


# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

Ph: 0866-2452129, Vijayawada

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి(Amaravati) సంపుటి(Vol):7 సంచిక(Issue):40 పేజీలు(Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం 18-ఆదివారం 25, సెప్టెంబర్ 2022


# కుప్పం వేదికగా... వైయస్‌ఆర్ చేయూత

- **రూ.4,949.44 కోట్లు జమ చేయనున్న సీఎం వైయస్ జగన్**
- **26,39,703 మంది పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు లబ్ధి**
- **కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నముఖ్యమంత్రి**
- **సీఎం పర్యటన నేపథ్యంలో భారీ ఏర్పాట్లు**

కుప్పం : కుప్పం వేదికగా వైయస్‌ఆర్ చేయూత పథకం కింద ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 26,39,703 మంది అక్కచెల్లెమ్మల ఖాతాల్లో రూ.4,949.44 కోట్ల ఆర్థిక సాయాన్ని జమ చేయనున్నారు. పేద అక్కచెల్లెమ్మల ఆర్థిక స్వావలంబన, సాధికారతే లక్ష్యంగా వరుసగా మూడో ఏడాది వైయస్‌ఆర్ చేయూత కింద సాయాన్ని అందిస్తున్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు తోబుట్టువుగా ఈ పథకం ద్వారా ఏటా రూ.18,750 చొప్పున నాలుగేళ్లలో మొత్తం రూ.75 వేలు ఆర్థిక సాయం చేయడం ద్వారా వారి జీవనోపాధిని మెరుగు పరుస్తున్నారు.

**ఇప్పటి వరకు రూ.14,110.62 కోట్ల లబ్ధి**

రాష్ట్ర వ్యాప్తంగా 26,39,703 కుటుంబాల్లోని మహిళలకు తద్వారా కోటి మంది జనాభాకు మేలు కలిగిస్తూ ఇప్పటి వరకు వైయస్‌ఆర్ చేయూత ద్వారా రూ.14,110.62 కోట్లు (నేడు జమ చేసే మొత్తంతో కలిపి) అందించారు. అంటే మూడేళ్లలో అర్హులైన ఒక్కో లబ్ధిదారుకు రూ.56,250 చొప్పున జమ చేశారు. వైయస్‌ఆర్ చేయూత పథకం ద్వారా అందిన నగదును లబ్ధిదారులు చిన్న, మధ్యతరహా వ్యాపారాలు చేసుకోవడానికి, ఇతర అవసరాలకు, జీవనోపాధి కార్యక్రమాలకు వినియోగించుకునేందుకు ప్రభుత్వం పూర్తి స్వేఛనిస్తోంది.

సాంకేతిక, బ్యాంకింగ్, మార్కెటింగ్ సహకారాలు అందిస్తూ.. కిరాణా షాపులు, గేదెలు, ఆవులు, మేకల పెంపకం వంటి వాటి ద్వారా జీవనోపాధి మార్గాలను చూపిస్తోంది. దిగ్గజ సంస్థలు, బ్యాంకులతో ఒప్పందం చేసుకుని వారి వ్యాపారాలను మందుకు నడిపిస్తోంది.





వీటితో పాటు 60 ఏళ్లు నిండిన అర్హులైన వారికి వైయస్‌ఆర్ పెన్షన్ కానుక ద్వారా ప్రతి నెలా 1వ తేదీనే కచ్చితంగా పింఛన్ పంపిణీ చేస్తోంది. అమ్మ కడుపులోని బిడ్డ నుంచి అవ్వల వరకు అందరినీ అన్ని దశల్లోనూ కంటికి రెప్పలా ఆదుకుంటోంది.

**జీవనోపాధి పెంపు ఇలా..**

ఇప్పటి వరకు 5,82,662 మంది అక్కచెల్లెమ్మలు వైయస్‌ఆర్ చేయూత ద్వారా కుటుంబ జీవన ప్రమాణాలను పెంచుకున్నారు. వీరిలో 1.10 లక్షల మంది కిరాణా దుకాణాలు, 60,995 మంది వస్త్ర వ్యాపారం, 1,15,446 మంది ఇతర జీవనోపాధి, 2,96,221 మంది ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకల పెంపకంలో రాణిస్తూ ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు. ప్రతి మండలానికి ఒక వైయస్‌ఆర్ చేయూత మహిళా మార్ట్ ద్వారా అక్కచెల్లెమ్మలకు తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు అందించడంతో పాటు మార్కెటింగ్‌లో శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రభుత్వం వారిని వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దుతోంది.

కిరాణా దుకాణాలు ఏర్పాటు చేసుకున్న అక్కచెల్లెమ్మలకు ఐటీసీ, హెచ్‌యూఎల్, పీఅండ్‌జీ, రిలయెన్స్ వంటి కార్పొరేట్ కంపెనీలతో టైఅప్ చేయించి మార్కెట్ రేటు కంటే తక్కువకు నాణ్యమైన సరుకులు అందేలా చర్యలు తీసుకుంది. పాడి గేదెలు, ఆవులు కొనుగోలు చేయడానికి సహాయం చేస్తూనే అమూల్ భాగస్వామ్యంతో మార్కెట్‌లో ఇస్తున్న ధర కంటే లీటర్ పాలపై రూ.5 నుంచి రూ.15 వరకు అదనంగా అందిస్తోంది. పేద అక్కచెల్లెమ్మలకు ఆర్థిక శక్తిని అందిస్తే వారి కుటుంబానికి మంచి జరుగుతుందని, జీవన స్థితిగతులు మెరుగు పడతాయన్న ఉద్దేశంతో సీఎం జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివిధ పథకాల ద్వారా 5,30,01,223 మంది అక్కచెల్లెమ్మలకు రూ.2,39,013.40 కోట్లు లబ్ధి చేకూర్చారు.

**శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు**

ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం కుప్పంలో పర్యటించనున్నారు. అనిమిగానిపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వైయస్‌ఆర్ చేయూత మూడో విడత నగదు జమ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా కుప్పం పురపాలక సంఘం అభివృద్ధికి సంబంధించి రూ.66 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన, రూ.11 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ప్రారంభోత్సవానికి అధికారులు ఏర్పాట్లు చేశారు.

సీఎం హోదాలో వైయస్ జగన్ తొలిసారి ఇక్కడ పర్యటించనున్న నేపథ్యంలో భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, స్వాగత తోరణాలతో కుప్పం నిండిపోయింది. కుప్పం చెరువు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభ వేదిక వరకు మూడు కిలోమీటర్ల మేర దారిపొడవునా స్వాగత తోరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. తగిన విధంగా బందోబస్తు ఏర్పాట్లు చేశారు. కాగా, ముఖ్యమంత్రి ఉదయం 9.15 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి, రేణిగుంట మీదుగా 10.45 గంటలకు కుప్పం చేరుకుంటారు. ఇక్కడ కార్యక్రమాల అనంతరం తిరిగి మధ్యాహ్నం 3.10 గంటలకు తాడేపల్లి చేరుకుంటారు.

# ఆయన అవసరం మాకు లేదు...




**రాజధాని వార్తలు,విజయవాడ:** హెల్త్ యూనివర్శిటీకి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టడాన్ని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ తప్పు పడుతోంది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల చివరిరోజు ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టడంతో ఆరంభమైన ఈ వివాదం ఇప్పటికీ సద్దుమణగట్లేదు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు దీనిపై స్పందించాయి. టాలీవుడ్ నుంచి కూడా విమర్శలు, అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.

అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, మంత్రులు, మాజీ మంత్రులు- ఈ విమర్శలను సమర్థవంతంగా తిప్పి కొడతున్నారు. మంత్రులు ఆర్ కే రోజా, గుడివాడ అమర్‌నాథ్, మేరుగ నాగార్జున, అంబటి రాంబాబు, డాక్టర్ సీదిరి అప్పల్రాజు, అమ్జాద్ బాషా, విడదల రజిని, మాజీ మంత్రులు అనిల్ కుమార్ యాదవ్, పేర్ని నాని, కొడాలి నాని.. ఇలా మెజారిటీ వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు టీడీపీపై కౌంటర్ అటాక్‌కు దిగారు. దీనితో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

వుయ్ డోన్ట్ నీడ్ ఎన్టీఆర్.. అంటూ గతంలో వైస్రాయ్ కుట్ర సమయంలో చంద్రబాబు- ప్రముఖ ఆంగ్ల దినపత్రిక దక్కన్ క్రానికల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ సారాంశానికి సంబంధించిన పోస్టర్లు అవి. ఈ ఇంటర్వ్యూను దక్కన్ క్రానికల్ పతాక శీర్షికన ప్రచురించింది. ఆ పేపర్ క్లిప్పింగ్‌కు చెందిన పోస్టర్లు ఇప్పుడు తాజాగా విజయవాడ వ్యాప్తంగా కనిపిస్తోన్నాయి.

**ప్రధాన కూడళ్లలో పోస్టర్లు**

విజయవాడలో జనసమ్మర్ధంతో కూడుకుని ఉండే దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ ఈ పోస్టర్లు వెలిశాయి. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పు వివాదం చెలరేగుతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో- రాష్ట్ర రాజకీయాలకు గుండెకాయగా చెప్పుకొనే విజయవాడలో ఈ పోస్టర్లు కనిపిస్తోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. రమేష్ హాస్పిటల్స్, బెంజ్ సర్కిల్, సిద్ధార్థ్ కాలేజీ, సత్యనారాయణపురం, గన్నవరం, కృష్ణలంక, పటమట, అజిత్‌సింగ్ నగర్, విద్యాధరపురం, గవర్నరు పేట.. వంటి పలు ప్రాంతాల్లో ఈ పోస్టర్లు వెలిశాయి.

**లక్షలాది మంది విజయవాడకు రానున్న వేళ..**

ప్రస్తుతం విజయవాడలో దసరా పండగ కోలాహలం నెలకొంది. ఇంద్రకీలాద్రిపై వెలిసిన కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచీ లక్షలాది మంది భక్తులు విజయవాడకు చేరుకోవడం ఒకట్రెండు రోజుల్లో ఆరంభమౌతుంది. ఇలాంటి వాతావరణంలో బాబు: వుయ్ డోన్ట్ నీడ్ ఎన్టీఆర్.. అనే పోస్టర్లు నగరవ్యాప్తంగా కనిపిస్తోండటం చర్చనీయాంశమౌతోంది. ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే వారు ఆసక్తిగా వాటిని తిలకిస్తోన్నారు.

ఈ పోస్టర్లను ఎవరు ఏర్పాటు చేశారనేది తెలియరావట్లేదు. దక్కన్ క్రానికల్‌లో చంద్రబాబు ఇచ్చిన ఇంటర్వ్యూ పతాక శీర్షికకు సంబంధించిన సమాచారం తప్ప వాటిపై మరెలాంటి పేర్లు గానీ, అసోసియేషన్లు గానీ, ఇతర వివరాలు గానీ లేవు. ఎన్టీఆర్ సానుభూతిపరులు వీటిని ఏర్పాటు చేసి ఉండొచ్చని తెలుస్తోంది. ఈ పేరు మార్పు వ్యవహారంలో టీడీపీ నాయకులు అటు జూనియర్ ఎన్టీఆర్‌ను కూడా టార్గెట్‌గా చేసుకుని విమర్శలు చేస్తోండటంతో ఆయన అభిమానులైనా ఈ పోస్టర్లను తెర మీదికి తెచ్చి ఉండొచ్చని భావిస్తున్నారు.

## ఎకో ఇండియాతో ఎపి శాక్స్ ఒప్పందం

**రాజధాని వార్తలు, అమరావతి:** శిక్షణా కార్యక్రమాల్ని నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సంస్థ (ఎపి శాక్స్) ఢిల్లీ కి చెందిన ఎకో ఇండియాతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఎపి శాక్స్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సెక్రటరీ



మరియు ఎపి శాక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిఎస్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఎపి శాక్స్ ఎపిడి డాక్టర్ కామేశ్వరప్రసాద్, ఎకో ఇండియా సంస్థ ఉపాధ్యక్షుడు డాక్టర్ సందీప్ భల్లా ఇందుకు సంబంధించిన ఒప్పంద పత్రాల్ని పరస్పరం అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి ఓ నోడల్ అధికారి డాక్టర్ టివిఎస్ఎన్ శాస్త్రి, క్యాన్సర్ కేర్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నరసింగరావు, డిఎంఇ కార్యాలయ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుగుణన్, పెపార్ సమన్వయకర్త డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎకో ఇండియాసంస్థ జనరల్ మేనేజర్ ఇ ఆర్ శ్రీబాబు తదితరులు పాల్గొన్నారు.




రాజధాని వార్తలు

# జీవన భారం

కరోనా విజృంభణలో కోల్పోయిన ఉద్యోగాలతో సామాన్య ప్రజలు అతలాకుతలం అవుతుంటే అత్యవసర సరకులైన బియ్యం, పాలు, పెరుగులపై జీఎస్టీ అమలుతో మూలుగే నక్కపై తాటిపండు పడిన చందంగా తయారైంది. రోజురోజుకు ఉద్యోగాలు కోల్పోతున్న వారి సంఖ్య పెరిగి దారిద్ర్య రేఖకు దిగువన పడే వారి సంఖ్య పెరిగిపోతోంది. పల్లెల్లో రైతులు కూడా డీలా పడటంతో వ్యవసాయ పనులతో బ్రతికే కూలీలుకూడా పనులు లేక పట్టణాలకు వలసపోతున్నారు. దక్షిణ భారత దేశంలో సంక్షేమ పథకాలు అమలు కావడం కాస్త ఉపశమనం కలిగించినా, ఉత్తర భారతదేశంలో అధికధరలతో గృహిణులకు పెద్ద సవాల్ ఎదురైంది. భార్యాభర్తలు వారి పిల్లలు, తల్లిదండ్రులతో కలసి ఉంటే పెద్దలకు మెడికల్ బిల్లులు, పిల్లలకు స్కూలు ఫీజులతో నెలకు రూ40 వేలు వచ్చినా సరిపోవడం లేదు సరికదా..నెలనెలా ఈఎంఐలు కట్టడం కూడా కష్టంగా మారిందని వారు వాపోతున్నారు. వీరి పరిస్థితే ఇలా ఉందంటే రోజువారీ కూలీలు నెలకు పది లేదా పదిహేను వేలు సంపాదనతో కుటుంబాన్ని నెట్టుకొచ్చేవారి పరిస్థితి ఎలా ఉంటుందో ఊహకు అందడం లేదు.

అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర ఎంతో ఎక్కువగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ (యూపీఏ) ప్రభుత్వంలోని ప్రధాని మన్మోహన్ సింగ్ సబ్సిడీ ధరలతో పెట్రోలు, వంటగ్యాస్ ధరలను నియంత్రిస్తూ సబ్సిడీ అమలు చేసేది. ఎన్‌డీఏ ప్రభుత్వం వచ్చాక క్రూడాయిల్ ధరలు అనూహ్యంగా తగ్గిపోయినా ప్రజలు మాత్రం రోజువారీ పెరిగే పెట్రోలు, వంట గ్యాస్ రేట్లతో నానా అవస్తలు పడుతున్నారు.(పెట్రోలు, గ్యాస్‌పై రోజువారీ రేట్లు పెరగడం ప్రపంచంలో ఎక్కడా లేదు.) కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ అమలు చేస్తే వచ్చే ఆదాయంతో అనేక అభివృద్ధి పనులు చేయగలుగుతుందని నమ్మబలికి ఇన్నేళ్లలో పటేల్ విగ్రహానికి రూ 3వేల కోట్లు ఖర్చుపెట్టడం మినహాయించి ఏం చేసిందో తెలియడం లేదు.

జీఎస్టీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వాల ఖజానాలను ఊడ్చిపారేసి, వారికి ఇవ్వాల్సిన వాటాను ఇవ్వకుండా చేతులెత్తేయడం అత్యంత దుర్మార్గం. 2014 నుంచి 2022 వరకు మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల కోసం రూ.14 లక్షల కోట్ల అప్పులను రద్దు చేసి ప్రజల నెత్తిన పెనుభారం మోపింది. ఉద్యోగుల జీతభత్యాలు, రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు పెంచక తప్పడం లేదు. దీంతో ప్రజలపై జీవన భారం అధికంగా పడుతోంది. దేశంలో ధనవంతులు – పేదల మధ్య వ్యత్యాసం పెరుగుతూ పోతోంది.

ఇదివరలో రూ. 30 వేలు సంపాదించేవారు నెలకు ఐదు నుంచి ఏడువేల వరకు ఆదా చేయగలిగే వారు. ప్రస్తుతం అదేకుటుంబం మూడు నుంచి ఐదు వేలవరకు అప్పులు చేయాల్సి వస్తోంది. దిగువ మధ్య తరగతి కుటుంబం పిల్లల కడుపు నింపడం కోసం తల్లిదండ్రులు తమ ఆకలిని చంపుకోవాల్సి వస్తోంది. పండగలు, పబ్బాలు, బంధువుల దగ్గరకు వెళ్లడం, ఫంక్షన్లు నిర్వహించుకోవడం చాలా తగ్గిపోయింది. తెల్లారి లేస్తూనే ఈ రోజు గడపడం ఎలా అని ఆలోచించాల్సి వస్తుంది.

ప్రజలకు చెందాల్సిన ప్రకృతి వనరులను ప్రభుత్వాలు వ్యక్తులకు ధారపోయడం,ప్రజాసమస్యలపై నిర్లక్ష్యం వహించడమే కాకుండా పన్నుల రూపంలో ప్రజల నుంచి ఎలా ముక్కుపిండి వసూలు చేయాలని ఆలోచించడం రాక్షసత్వమయితే, ఆయా పథకాలను బహుమేలని, ఎన్నడూ లేని విధంగా దేశప్రజలు సంతోష సౌభాగ్యాలతో సకల సంపదలతో తులతూగుతున్నారని ప్రజానేతలు ప్రవచించడం అనాగరికం.

Visit us online at
http:/rajadhanivartalu.com

# విద్వేషాలు కేరాఫ్ ఛానల్స్




రాజధాని వార్తలు డెస్క్ :టీవీ చర్చల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. "కేంద్ర ప్రభుత్వం మూగ ప్రేక్షకుడిలా అన్ని చూస్తోంది, ఇది చాలా చిన్న సమస్యగా భావిస్తోంది"అని కోర్టు అన్నది. ఈ తరహా చర్చల నియంత్రణకు ప్రభుత్వం మార్గదర్శకాలు సిద్ధం చేయాలని ప్రభుత్వానికి జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ రిషీకేశ్ రాయ్‌లు సభ్యులుగాగల ద్విసభ్య ధర్మాసనం సూచించింది. అంతేకాకుండా, టీవీల్లో చర్చల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం ఏదైనా చట్టాన్ని తీసుకురావాలని అనుకుంటోందా, లేదా ? అని ధర్మాసనం ప్రశ్నించింది. "విద్వేషాల నుంచి టీఆర్‌పీ పెరుగుతోంది, టీఆర్‌పీ నుంచి లాభాలు వస్తున్నాయి"అని కోర్టు అన్నది.ప్రభుత్వం ఈ విషయంలో చట్టాన్ని తీసుకొచ్చేలోగా తాము కొన్ని మార్గదర్శకాలు విడుదల చేస్తామని కూడా కోర్టు స్పష్టంచేసింది. చర్చల విషయంలో టీవీ ఛానెళ్లకు, కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఘాటైన సూచనలు చేయడం ఇదే తొలిసారి కాదు.

యూపీఎస్‌సీ జిహాద్

2020లో సుదర్శన్ న్యూస్ ఛానెల్‌లో "యూపీఎస్‌సీ జిహాద్"పేరుతో ఒక కార్యక్రమం నిర్వహించడంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్రం ఏం చర్యలు తీసుకోకపోవడంతో తాము జోక్యం చేసుకోవాల్సి వస్తుందని అన్నారు.'యూపీఎస్‌సీ జిహాద్' ప్రోగ్రాంను ఆపేయాలని యూపీ హైకోర్టు మొదట 2020 సెప్టెంబర్ 10న ఆదేశాలు జారీచేసింది. అయితే, ఆ తర్వాత ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవచ్చని కేంద్ర సమాచార, ప్రసార శాఖ అనుమతి ఇచ్చింది.

కార్యక్రమ నిర్వహణకు ముందుగా స్క్రిప్ట్ తాము అడగలేమని, కార్యక్రమం నిర్వహించకముందే అడ్డుకోవడం సాధ్యపడదని అనుమతులు ఇచ్చేటప్పుడు కేంద్రం చెప్పింది.

మీడియాకు శత్రువు మీడియానే

మీడియాకు దేశంలోని ప్రధాన వార్తా ఛానెళ్లే ముప్పు లాంటివని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో ఆసియా–పసిఫిక్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ బ్రాడ్‌కాస్టింగ్ డెవలప్‌మెంట్ నిర్వహించిన సదస్సులో అనురాగ్ ఠాకూర్ మాట్లాడారు.'నిజమైన జర్నలిజం అంటే వాస్తవాలు చెప్పడం, అన్ని కోణాలనూ ప్రేక్షకుల ముందు ఉంచడం, అందరి అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వడం. నా అభిప్రాయ ప్రకారం, ఇవాళ మీడియాకు అతిపెద్ద ముప్పు డిజిటల్ మీడియా అసలు కాదు. ప్రధాన వార్తా ఛానెళ్లే మీడియాకు ముప్పుగా మారుతున్నాయి. మీరు అతిథులను కార్యక్రమానికి ఆహ్వానిస్తే, వారు ప్రజలను విభజించే, విద్వేషాన్ని వ్యాపింపచేసే వ్యాఖ్యలు చేయకుండా చూసుకోవాలి. అలా లేనిపక్షంలో మీ ఛానెల్ విశ్వసనీయతను మీరే తగ్గించుకుంటున్నారు"అని అనురాగ్ వ్యాఖ్యానించారు. మరోవైపు టీవీ ఛానెళ్ల చర్చలరకు గెస్టులుగా వెళ్లేవారు కూడా ముందుగా ఆ ఛానెల్ చరిత్ర గురించి తెలుసుకోవాలని అనురాగ్ ఠాకూర్ అన్నారు. ముఖ్యంగా శైలి, మాట తీరు, ప్రసారం చేస్తున్న దృశ్యాలు ఇలా అన్నింటినీ పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. 2020లో సుదర్శన్ న్యూస్ కేసును విచారిస్తున్న మసయంలో కేంద్రం తరఫున సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ ఈ విషయంలో కేంద్రం సమగ్ర, సవివర మార్గదర్శకాలను తీసుకొస్తోందన్నారు.

## ఏపీ మంత్రి విశ్వరూప్‌కు అస్వస్థత



ఏపీ కేబినెట్ లో సీనియర్ మంత్రి విశ్వరూప్ అస్వస్థతకు గురయ్యారు. ఆయనను మెరుగైన చికిత్స కోసం ముంబాయికి తీసుకెళ్లారు. కొంత కాలంగా విశ్వరూప్ అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. ప్రస్తుతం ఆయన గుండె సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లుగా తెలుస్తోంది. దీంతో, ముంబాయిలోని ఒక ప్రముఖ ఆస్పత్రిలో చికిత్స కోసం తరలించారు. విశ్వరూప్ గతంలో వైఎస్సార్ హయాంలోనూ మంత్రిగా పని చేసారు. తూర్పు గోదావరి జిల్లా అమలాపురం నుంచి ఆయన ఎమ్మెల్యేగా ఉన్నారు.

కోనసీమ జిల్లా పేరు మార్పుకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళన సమయంలో అమలాపురంలోని మంత్రి విశ్వరూప్ నివాసం దహనం చేసారు. ఆ తరువాత వైఎస్సార్ వర్ధంతి నాడు జరిగిన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. అదే రోజున తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో రాజమహేంద్రవరం ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అందించారు. ఆయన న్యూరో సమస్యతో బాధపడుతున్నట్లుగా గుర్తించారు. ఆ తరువాత జిల్లాకు చెందిన పార్టీ నేతలు హైదరాబాద్ లో సిటీ న్యూరో సెంటర్ లో చేర్పించారు. అక్కడ చికిత్స తీసుకున్న తరువాత మంత్రి కోలుకున్నారు. చికిత్స పొందుతున్న సమయంలోనే ముఖ్యమంత్రి జగన్ ఆయన ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేసారు.


కోలుకున్నట్లుగా కనిపించిన మంత్రి విశ్వరూప్ తిరిగి.. కొంత అనారోగ్య సమస్యలతో బాధ పడుతుండగా.. ఆయనకు గుండె సమస్యలను గుర్తించారు. దీనికి చికిత్స తీసకోవాలని వైద్యులు సూచించారు. దీంతో..ఇప్పుడు ముంబాయికి తీసుకెళ్లారు. 2019 ఎన్నికల్లో గెలిచిన తరువాత తూర్పు గోదావరి జిల్లా నుంచి ముగ్గురికి జగన్ తొలి కేబినెట్ లో అవకాశం దక్కింది. అందులో మంత్రిగా విశ్వరూప్ కు ఛాన్స్ దక్కింది. తిరిగి ఆరు నెలల క్రితం జగన్ తన కేబినెట్ ప్రక్షాళన చేసారు. అందులో భాగంగా.. జిల్లా నుంచి విశ్వరూప్ తిరిగి మంత్రిగా కంటిన్యూ అయ్యారు. అయితే, శాఖ మార్పు జరిగింది. ప్రస్తుతం విశ్వరూప్ రవాణా శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఆయన చికిత్స తరువాత కొంత కాలం విశ్రాంతి అవసరమని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

### గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ ప్రథమ వార్షికోత్సవ వేడుక..

గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి నేటికి ఒక సంవత్సరం పూర్తయినందున జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు హాజరై గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టీనా ను మర్యాపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేసి తదుపరి జడ్పిటిసి సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేసి,వారినుద్దేశించి ప్రసంగిస్తున్న గుంటూరు నగర పాలక సంస్థ మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్లు శోంటిరెడ్డి నర్సిరెడ్డి,బత్తుల అనురాధ,జడ్పిటిసి లు,ఎంపిపి లు,ఎంపిటిసి లు,జిల్లా పరిషత్ వివిధ విభాగాల అధికారులు,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కత్తెర సురేష్ఇ,తర నాయకులు పాల్గొన్నారు.

# ఇరాన్‌లో మొరాలిటీ పోలీసులు ఎవరు? ఏం చేస్తారు?

రాజధాని వార్తలు డెస్క్ : ఇరాన్ మొరాలిటీ పోలీసుల చేతిలో 22 ఏళ్ల మహసా అమీనీ మరణం ఆ దేశంలో ఆగ్రహ జ్వాలలు రగిలించింది. ఇస్లామిక్ రిపబ్లిక్ విధించే డ్రెస్ కోడ్‌ను, దానిని కఠినంగా అమలు చేస్తున్నవారికి వ్యతిరేకంగా మహిళలు తలకు కట్టుకునే హిజాబ్‌లను తగులబెట్టి తమ ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. దేశం నలుమూలలా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.గస్త్-ఎ-ఇర్షాద్ (గైడెన్స్ గస్తీ దళాలు) అనేది ఇరాన్‌లో ఒక ప్రత్యేక పోలీసు విభాగం. ప్రజలు ఇస్లామిక్ నైతిక విలువలను గౌరవించేలా చూడడం, "సక్రమంగా" దుస్తులు ధరించని వ్యక్తులను నిర్బంధించడం వంటివి వీరి విధుల్లో భాగం.షరియా చట్టాలను అనుసరించి రూపొందించిన ఇరాన్ చట్ట ప్రకారం, మహిళలు తప్పనిసరిగా హిజాబ్ ధరించాలి. తల, జుట్టు కనిపించకూడదు. శరీరం కనబడకుండా పొడవైన, వదులుగా ఉండే దుస్తులు ధరించాలి.మహసా అమీనీ ధరించిన హిజాబ్ కింద నుంచి జుట్టు కొంచం కనిపిస్తోందని టెహ్రాన్ మొరాలిటీ పోలీసులు ఆమెను సెప్టెంబర్ 13న అరెస్ట్ చేశారు. నిర్బంధంలో ఆమె స్పృహ తప్పిపడిపోయారు. కొద్దిసేపటికే కోమాలోకి వెళ్లిపోయారు. మూడు రోజుల తరువాత ఆస్పత్రిలో మరణించారు.పోలీసు అధికారులు ఆమెను తలపై లాఠీతో కొట్టారని, ఆమె తలను వాహనానికేసి కొట్టారని వచ్చిన ఆరోపణలను పోలీసులు ఖండించారు."మహిళలను రక్షించేందుకే మొరాలిటీ పోలీసు వ్యవస్థ ఉందని, మహిళలు సరైన దుస్తులు ధరించకపోతే, మగవాళ్లు రెచ్చిపోయి వారికి హాని కలిగిస్తారు.వాళ్లంతా ఆరు బృందాలుగా పనిచేశారని, ఒక్కో బృందంలో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉండేవారని, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలపై దృష్టి పెడతారు.' రద్దీగా ఉండే ప్రదేశాలను వారు ఎంచుకుంటారు.



డ్రెస్ కోడ్ ఉల్లంఘించినవారిని ఎక్కువమందిని పట్టుకోలేకపోతే తను సరిగా పనిచేయట్లేదని తన పై అధికారుల నుంచి వత్తిడి వస్తోందని పోలీసులు చెబుతారు. ముఖ్యంగా, నైతికత పాటించనివారిని అరెస్ట్ చేసినప్పుడు వాళ్లు

ప్రతిఘటిస్తే, తమ పని మరింత కష్టమవుతుందని చెబుతారు."జనాన్ని తీసుకొచ్చి వ్యాన్‌లోకి ఎక్కించాలి. అదే వాళ్లకు కావాలి. అలా చేస్తున్నప్పుడు నేనెన్ని సార్లు ఏడ్చానో తెలుసా? నేను మీలాంటి వాడిని కాదని నా పై అధికారులకు చెప్పాలనుకునేవాడిని. మాలో చాలామంది సాధారణ సైనికులు. తప్పనిసరి మిలటరీ సర్వీస్ చేస్తున్నవారు. నాకు చాలా బాధ అనిపించేది." అని పేరు చెప్పడానికి ఇష్టపడని పోలీసులు చెబుతున్నారు.

విప్లవానంతర విధానం

1979 ఇస్లామిక్ విప్లవం తరువాత ఇరాన్‌లో ఇస్లామిక్ విలువలను కఠినంగా అమలుచేసే పద్ధతి మొదలైంది. అంటే హిజాబ్ సరిగ్గా ధరించకపోవడం, తప్పనిసరిగా ధరించాల్సిన దుస్తులను ధరించకపోవడం మొదలైనవాటికి వ్యతిరేకంగా ఇరాన్ అధికారులు పోరాటం ప్రారంభించారు. మహిళలు నిరాడంబరమైన దుస్తులు ధరించాలన్నదే వీరి ప్రధాన లక్ష్యం.అప్పట్లో చాలామంది మహిళలు ఈ నియమాలను పాటించేవారు. కానీ, చిన్న చిన్న స్కర్టులు ధరించడం, తల కప్పుకోకపోవడం కూడా టెహ్రాన్‌లో తరచుగా కనిపించేది. 1979లో షా మొహమ్మద్ రెజా పహ్లావిని పదవి నుంచి కిందకు దించేవరకు కొంతమంది మహిళల దుస్తుల్లో పాశ్చాత్త ధోరణి కనిపించేది. రెజా పహ్లావికి పాశ్చాత్య అనుకూల భావాలు ఉండేవి. ఆయన భార్య ఫరా తరచూ పాశ్చాత్య దుస్తులు ధరించేవారు. ఆమెను ఆధునిక మహిళకు ఉదాహరణగా చెప్పుకునేవారు.

కానీ, ఇస్లామిక్ రిపబ్లిక్ స్థాపించిన కొద్ది నెలలకే, రెజా పహ్లావి హయాంలో రూపుదిద్దుకున్న మహిళా హక్కుల చట్టాలను రద్దు చేయడం ప్రారంభించారు."ఇదంతా ఒక్క రాత్రిలో జరిగినది కాదు. క్రమక్రమంగా జరిగింది" అని మానవ హక్కుల న్యాయవాది, 78 ఏళ్ల మెహ్రాంగీజ్ కర్ చెబుతున్నారు. ఇరాన్‌లో మొట్టమొదటి హిజాబ్ వ్యతిరేక ఉద్యమానికి సహకారం అందించిన కార్యకర్త ఆమె."ఇస్లామిక్ ఉద్యమం తరువాత మహిళలు, పురుషులు వీధుల్లో నిల్చుని హిజాబ్‌లను ఉచితంగా, గిఫ్ట్ పేపర్‌లో చుట్టి మహిళలకు బహుమతులుగా అందించారు" అని ఆమె చెప్పారు. 1979 మార్చి 7న ఇస్లామిక్ విప్లవ నాయకుడు అయతొల్లా రుహొల్లా ఖొమేనీ ఒక ఆదేశాన్ని జారీ చేశారు. కార్యాలయాల్లో మహిళలు హిజాబ్ ధరించడం తప్పనిసరని, అలా ధరించినవారిని "నగ్నంగా" పరిగణించాలని ఆదేశించారు."ఆయన ప్రసంగాన్ని చాలామంది ఇస్లామిక్ విప్లవకారులు ఒక ఆజ్ఞగా స్వీకరించారు. బలవంతంగానైనా మహిళలు హిజాబ్ ధరించేలా చూడాలని భావించారు. దీన్ని ఒక్క రోజులోనే అమలుచేయడం ప్రారంభిస్తారని చాలామంది భయపడ్డారు. అందుకే మహిళలు ప్రతిఘటించడం మొదలుపెట్టారు" అని మెహ్రాంగీజ్ కర్ చెప్పారు. ప్రస్తుతం ఆమె వాషింగ్టన్ డీసీలో నివాసముంటున్నారు.

ఖొమేనీ ఆదేశం వచ్చిన మర్నాడు, అంటే 1979 మార్చి 8, అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు 1,00,000 కంటే ఎక్కువ మంది ప్రజలు, ప్రధానంగా మహిళలు టెహ్రాన్ వీధుల్లో నిరసనలు చేపట్టారు

కఠినంగా శిక్షల అమలు

ఇరాన్ అధ్యక్ష పదవిలో ఎవరు ఉంటారన్న దానిబట్టి, ఈ నియమాలు ఏ మేరకు అమలు చేస్తారు, శిక్షల తీవ్రత ఎంత వరకు ఉంటుందన్నది మారుతూ ఉంటుంది.2004లో టెహ్రాన్ మేయర్, అతి సంప్రదాయవాది అయిన మహమూద్ అహ్మదీనెజాద్ అధ్యక్ష పదవికి ప్రచారం చేస్తున్నప్పుడు, ఈ అంశంలో కొంత ప్రగతిశీలంగా కనిపించడానికి ప్రయత్నించారు."ప్రజలకు భిన్నమైన అభిరుచులు ఉంటాయి. వారందరికీ మనం సేవలు అందించాలి" అని ఆయన ఒక టీవీ ఇంటర్వ్యూలో చెప్పారు.

అయితే, ఎన్నికల్లో ఆయన గెలిచిన మరుసటి సంవత్సరం గస్త్-ఎ-ఇర్షాద్‌ను అధికారికంగా స్థాపించారు. అప్పటి వరకు, ఇస్లామిక్ డ్రెస్ కోడ్‌ను అనధికారికంగా అమలుచేసేవారు. పారామిలటరీ దళాలు, చట్టలను అమలుచేసే ఇతర వ్యవస్థలు ఈ డ్రెస్ కోడ్ అమలును అనధికారికంగా పర్యవేక్షించేవి.

పోలీస్ స్టేషన్‌లో ప్రాణాలు కోల్పోయిన యువతి

మొరాలిటీ పోలీసులు కఠినమైన వైఖరి అవలంబిస్తారనే విమర్శలు ఉన్నాయి. మహిళలను తరచుగా అరెస్టులు చేయడం, సొంతవారెవరైనా వచ్చి ఇకపై వారు డ్రెస్ కోడ్ తప్పనిసరిగా పాటిస్తారని హామీ ఇస్తేనే వారిని విడుదల చేస్తారు."లిప్‌స్టిక్ పూసుకున్నామని నన్ను, మా అమ్మాయిని అరెస్ట్ చేశారు. మమ్మల్ని పోలీసు స్టేషనుకు తీసుకెళ్లారు. నా భర్తను పిలిచి, హిజాబ్ లేకుండా 'మమ్మల్ని బయటకు పంపించనని'





మాటిస్తూ ఒక కాగితంపై సంతకం చేయమన్నారు" అని మరొక మహిళ చెబుతున్నారు. టెహ్రాన్‌కు చెందిన మరొక మహిళను కూడా ఇలాగే అరెస్ట్ చేశారు. ఆమె వేసుకున్న బూట్లు పురుషులను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని చెబుతూ ఒక మహిళా అధికారి ఆమెను నిర్బంధించారు."నేను నా భర్తకు ఫోన్ చేసి, మరొక జత చెప్పులు తీసుకురమ్మని చెప్పాను. నేను సరైన దుస్తులు ధరించలేదని ఒక కాగితంపై సంతకం చేయించారు. ఇప్పుడు నాపై క్రిమినల్ రికార్డు ఉంది" అని ఆమె వాపోయారు.ఇవే కాకుండా, కొట్టడం, ఇంకా క్రూరంగా ప్రవర్తించడం, అసాధారణ రీతిలో శిక్షించడం వంటి ఎన్నో ఘటనలను ఉంటాయని మహిళలు ఆక్రోశిస్తున్నారు.

ఒంటిపైకి బొద్దింకలు పాకిస్తామంటున్నారు

గత ఏడాది ఇరాన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రెసిడెంట్ ఇబ్రహీం రైసీ కొత్త నిబంధనల జాబితాను అమలు చేసేందుకు ఆగస్టు 15న ఆర్డర్‌పై సంతకం చేశారు.

నిఘా కెమేరాల సహాయంతో హిజాబ్ ధరించని మహిళలను గుర్తించి జరిమానా విధించడం, లేదా వారికి కౌన్సిలింగ్ ఇప్పించడం, హిజాబ్ నిబంధనలను ప్రశ్నించినా, ఆన్‌లైన్‌లో దానికి వ్యతిరేకంగా పోస్టులు రాసినా అరెస్ట్ చేయడం వంటివి ఈ కొత్త నిబంధనల్లో ఉన్నాయి.దాంతో, అరెస్టులు పెరిగాయి. కానీ, నిరసనగా మహిళలు హిజాబ్ లేకుండా సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలు పోస్ట్ చేయడం కూడా పెరిగింది. అమీనీ మరణం తరువాత ఇది ఇంకా పెరిగింది. ప్రస్తుతం అమెరికాలో ఉన్న జర్నలిస్ట్, కార్యకర్త మసీహ్ అలినేజాద్ గత కొన్నేళ్లుగా ఆన్‌లైన్‌లో హిజాబ్ వ్యతిరేక ప్రచారాలు నిర్వహించారు. అవన్నీ చాలా వైరల్ అయ్యాయి.

అమీనీ మరణం చాలామందిని వ్యక్తిగతంగా కదిలించిందని మసీహ్ అలినేజాద్ అభిప్రాయపడ్డారు.

హిజాబ్‌లకు నిప్పంటిస్తూ నిరసనలు

సకెజ్ నగరంలో అమీనీ అంత్యక్రియల సందర్భంగా మహిళలు తమ హిజాబ్‌లను తొలగించి గాలిలో ఊపడం ప్రారంభించారు.ఆ తరువాత కూడా నిరసనలు కొనసాగాయి. దేశవ్యాప్తంగా మహిళలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేశారు. హిజాబ్‌లకు నిప్పంటించి వీడియోలు చిత్రీకరించారు. పురుషులు కూడా నిరసనల్లో పాల్గొన్నారు.

"ఇదంతా చూస్తూంటే, జర్మనీలో బెర్లిన్ వాల్ పగలగొట్టడానికి ప్రజలు చేసిన ఉద్యమం గుర్తొస్తోంది. ఇది అలాంటి క్షణం" అని అలినెజాద్ చెప్పారు.

"నాకు ఆశ, ఉత్సాహం కలిగించిన విషయం ఏమింటంటే మొట్టమొదటిసారిగా ఈ అమ్మాయిలు ఒంటరి పోరాటం చేయడంలేదు. ఈసారి పురుషులు కూడా వారితో జతకలిశారు" అని ఆమె అన్నారు.

అమీనీ తండ్రి ఆవేదన

ఇరాన్‌లోని సకెజ్ నగరానికి చెందిన కుర్దిష్ మహిళ అమీనీ ఈనెల 16న టెహ్రాన్ ఆస్పత్రిలో చనిపోయారు. పోలీసులు అరెస్ట్ చేశాక ఆమె స్పృహ తప్పిపడిపోయారు. మరికొద్దిసేపటికి కోమాలోకి వెళ్లిపోయారు. మూడు రోజుల తరువాత ఆస్పత్రిలో ప్రాణాలు విడిచారు.'నా కూతురు శవాన్ని కూడా నన్ను చూడనివ్వలేదు. ఆమె గురించి అధికారులు చెబుతున్నవన్నీ అబద్ధాలు' అని అమీనీ మహసా తండ్రి ఆవేదన చెందుతున్నారు.

ఇరాన్‌లో 22 ఏళ్ల అమీనీ మరణం ప్రకంపనాలు సృష్టించింది. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. అయితే, ఆమె మరణం గురించి అధికారులు చెబుతున్నవన్నీ అబద్ధాలని ఆమె తండ్రి ఆరోపిస్తున్నారు. తన కూతురి శవ పంచనామా (అటాప్సీ) నివేదికను కూడా తనకు చూపించలేదని, అరెస్ట్‌కు ముందే ఆమె ఆరోగ్యం బాలేదన్నది అవాస్తవమన్నారు. పోలీసు కస్టడీలో ఆమెను కొట్టినట్టు ప్రత్యక్ష సాక్షులు చెప్పారని ఆయన అన్నారు. అయితే, ఇరాన్ అధికారులు ఈ ఆరోపణలను తోసిపుచ్చారు.

ఆమె మరణం తర్వాత జరిగిన నిరసన ప్రదర్శనల్లో 17మంది మరణించారు. అయినప్పటికీ ఇరాన్ అంతటా మహిళలు వీధుల్లో కొచ్చి తమ నిరసనను తెలియచేస్తున్నారు. మహసా అమీని మరణంపై విచారణ జరపుతామని ఇరాన్ అధ్యక్షుడు ఎబ్రాహిమ్ రెయిసీ అన్నారు. ఇరాన్ మీద ఆరోపణలు చేస్తూ పాశ్చాత్య దేశాలు ఆత్మవంచన చేసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.



### గుంటూరు, విజయవాడ లలో హెచ్‌ఆర్‌సీ క్యాంపు కోర్టుల నిర్వహణ...

కర్నూలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సెప్టెంబర్ 26 నుంచి 30వ తేదీ వరకు గుంటూరు, విజయవాడ లలో హెచ్‌ఆర్‌సీ క్యాంపు కోర్టులు నిర్వహించనున్నట్లు కమిషన్ కార్యదర్శి సంపర వెంకట రమణ మూర్తి కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రకటించారు. సెప్టెంబర్ 26, 27 తేదీ లలో గౌరవ కమిషన్ పరిశీలనలో వున్న గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల కేసుల విచారణలు గుంటూరు లోని జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో క్యాంపు కోర్టు నిర్వహణ జరుగునున్నట్లు. అదేవిధంగా సెప్టెంబర్ 28, 29,30 తేదీల్లో విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల కేసుల విచారణలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు...

క్యాంపు కోర్టుకు సంబంధించిన ఇతర వివరముల కొరకు క్యాంపు కోర్టు నోడల్ ఆఫీసర్ /కమిషన్ విభాగాధికారి బొగ్గరం తారక నరసింహ కుమార్ 9440788389. ఎన్. సురేష్ బాబు లను 9951992046 / 08518 248248, కేసులకు సంబంధించిన వివరాల కోసం ఈ నెంబర్ లలో సంప్రదించవచ్చని వారు తెలిపారు...

# వీక్లీ రౌండప్

## రాజధాని వార్తలు

### ఎదవేగి ఎస్సై సత్యనారాయణ సస్పెండ్

ఏలూరు జిల్లా పెదవేగి పోలీస్ స్టేషన్ పరిధిలో తల్లి కూతురులు ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో సదరు కేసులో నిర్లక్ష్యము వహించిన పెదవేగి ఎస్సై సత్యనారాయణ ను ఏలూరు రేంజ్ డీఐజీ శ్రీ పాల రాజు ఐ.పి.యస్ విధులు నుండి సస్పెండ్ చేసారు.

## నాడు నేడు పాఠశాలలో

నాడు నేడు పాఠశాలలో అదనపు గదులునిర్మాణం , మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు నిర్మాణాలను, నాడు - నేడు మొదటి విడతలో చేసిన పనులను పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్, అడ్వైజర్ మురళి, సర్వశిక్షా అభియాన్ ఎస్ పి డి శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి .

ఇటీవల నర్సాపురం మండలం సీతారామపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో జరుగుతున్న పనులను, తూర్పు తాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి విడతలో జరిగిన పనులను వారు పరిశీలించారు. నాడు నేడు పాఠశాల అభివ ృద్ధిలో ఏమైనా సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే వెంటనే ద ృష్టికి తీసుకురావాలని వారు అన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణం గురించి సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ , ఇంజినీరింగ్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు. అదనపు గదులు నిర్మాణం కు వచ్చిన స్టీల్ , సిమ్మెంట్ , ఇసుక , కంకర తదితర మెటీరియల్ ఎంతవచ్చింది , ఎంత వినియోగించారు, ఇంకా ఎంత నిల్వలు ఉన్నాయి ఫిజికల్ గాను రిజిస్టర్ ను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారం అందిస్తున్నది లేనిది పరిశీలించి ఆహారాన్ని రుచి చూసి చాలా బాగుందని సంత ృప్తి వ్యక్తం చేశారు. తూర్పు తాళ్లలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మొదటి విడత నాడు - నేడు లో జరిగిన పనులను వారు పరిశీలించారు. పదవ తరగతి ఏ , బి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఏవిధంగా పాఠాలు చెపుతున్నారో అడిగి తెలుసుకున్నారు. వారు విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు పాఠశాల లైబ్రరీ లో ఉన్న టెక్ట్స్ పుస్తకాలను ఇంటికి తీసుకెళ్లి చదువు చదువుకోవాలని, టెక్ట్స్ బుక్స్ అన్ని బాగా చదవాలని వారు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి పైకి రావాలని వారు అన్నారు . మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బియ్యం కోడిగుడ్లు ఇతర వస్తువులకు భద్రపరిచిన స్టోర్ రూమును వారు పరిశీలించారు. స్టోర్ రూమ్ లో ఉన్న స్టాకు ,రిజిస్టర్ లో ఉన్న స్టాకులను వారు పరిశీలించారు. పాఠశాలల్లో నిర్మించిన మరుగుదొడ్లను, వాటర్ పైపులైను వారు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో నర్సాపురం సబ్ కలెక్టర్ సి విషుచరణ్, డీఈవో ఆర్ వెంకట రమణ, సమగ్ర శిక్ష అభియాన్ సమన్వయకర్త శ్యామ్ సుందర్, హెచ్ ఎం, ఇంజినీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

### తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో యూకే , యూరప్ దేశాలలో శ్రీనివాస కళ్యాణోత్సవాలు...

APNRTS అధ్యక్షులు శ్రీ వెంకట్ ఎస్. మేడపాటి-

యూకే, యూరప్ దేశాలలో స్థిరపడిన తెలుగు, భారతీయుల కోసం అక్టోబర్ 15 నుండి నవంబర్ 13వ తేదీ వరకు పది (10) నగరాల్లో శ్రీనివాస కళ్యాణములు నిర్వహించనున్నట్లు టీటీడీ చైర్మన్ శ్రీ వై.వి. సుబ్బారెడ్డి గారు వెల్లడించారు. యూకే ,యూరప్ దేశాలలో "శ్రీనివాస కళ్యాణోత్సవం" పోస్టర్లను తితిదే అధ్యక్షులు శ్రీ వై.వి. సుబ్బారెడ్డి, APNRTS అధ్యక్షులు శ్రీ, వెంకట్ ఎస్. మేడపాటి తిరుమలలో ఈరోజు (23.09.22) ఆవిష్కరించారు. అనంతరం శ్రీ వై.వి. సుబ్బారెడ్డి గారు మీడియాతో మాట్లాడుతూ... గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశం మేరకు కోవిడ్ తర్వాత రాష్ట్ర, దేశ, విదేశాల్లో శ్రీనివాస కళ్యాణములు నిర్వహించాలని నిరయించాము. ఇందులో భాగంగా జూన్, జూలై 2022 నెలలలో అమెరికాలోని 9 నగరాల్లో అంగరంగ వైభవంగా శ్రీ మలయప్ప స్వామి వారి కళ్యాణాలు ఆయా అసోసియేషన్ల సహకారంతో నిర్వహించామన్నారు. అనంతరం యూకే లోని యునైటెడ్ కింగ్ డమ్ తెలుగు అసోసియేషన్ UKTA కోరిక మేరకు యూకే ,యూరప్ దేశాలలోని భక్తులకోసం తితిదే శ్రీవారి కళ్యాణాలు నిర్వహించాలని నిర యించిందన్నారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ APNRTS ఆయా నగరాల్లోని కార్యనిర్వాహకులతో సమన్వయము చేస్తోందన్నారు.

తితిదే నియమాల ప్రకారం శ్రీవారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది. తిరుమల శ్రీవారి దేవస్థానం నుండి వచ్చే అర్చకులు, వేద పండితులు వైఖానస ఆగమం ప్రకారం శ్రీవారి కళ్యాణాన్ని నిర్వహిస్తారు. ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమం మొదలవుతుంది. తిరుమలలో లాగానే శాస్త్రోక్తంగా, కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుంది. యూకే మరియు యూరప్ దేశాల్లోని ఆయా నగరాల్లో తెలుగు, భారతీయ అసోసియేషన్లు భక్తులకు అన్ని సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కళ్యాణోత్సవం తిలకించడానికి అందరూ ఆహ్వానితులే. భక్తులందరూ స్వామి వారి కళ్యాణోత్సవాన్ని ప్రత్యక్షంగా వీక్షించి, ఆ దేవదేవుడి ఆశీర్వాదాలు పొందాలని, స్వయంగా తిరుమల నుంచి తెప్పించిన లడ్డూ ప్రసాదాన్ని భక్తులందరికీ అందించడం జరుగుతుందని శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మ ప్రచారం పెద్ద ఎత్తున నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం, తితిదే సిద్ధంగా ఉన్నాయని తితిదే ఛైర్మన్ శ్రీ వై.వి. సుబ్బారెడ్డి వెల్లడించారు.

APNRTS అధ్యక్షులు శ్రీ వెంకట్ ఎస్. మేడపాటి

యూకే ,యూరప్ దేశాలలో దేవదేవుడైన శ్రీవారి కళ్యాణాలు నిర్వహించడానికి ఆయా నగరాల కార్యనిర్వాహక వర్గంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ, అక్కడ ఏర్పాట్లను, వారికి కావలసిన సామాగ్రి విషయంలో ఇటు తితిదే అర్చకులు, వేదపండితులతో సమన్వయం చేస్తున్నామన్నారు.

యూకే,యూరప్ దేశాలలో "శ్రీనివాస కళ్యాణం" జరిగే నగరాలు, తేదీలు:

15th October, 2022 Basingstoke, UK
16th October, 2022 Manchester, UK
22nd October, 2022 Belfast, Northern Ireland, UK
23rd October, 2022 Dublin, Ireland, UK
29th October, 2022 Zurich, Switzerland, EU
30th October, 2022 Amsterdam, Netherlands, EU
05th November, 2022 Frankfurt, Germany, EU 06th November, 2022 Paris, France, EU12th November, 2022 London, UK
13th November, 2022 Edinburgh, Scotland, UK

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవంలో %NRI పాల్గొని, ఆ దేవదేవుడి క ృపకు పాత్రులుకాగలరని ఆశిస్తున్నాం.

– చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

---

### రెండవ ఏడాది వైఎస్సార్ జీవితకాల సాఫల్య పురస్కారాలు అచీవ్‌మెంట్ అవార్డులు-2022 ఎంపికకు అభ్యర్ధుల నుండి దరఖాస్తుల స్వీకరణ

◆ సెప్టెంబర్ 30వ తేదీలోగా దరఖాస్తుల స్వీకరణకు గడువు

◆ నవంబర్ 1న రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా అవార్డుల ప్రదానం

◆ వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనపరిచిన వ్యక్తులు, సంస్థలకు పురస్కారాల్లో ప్రాధాన్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న "వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్, వైఎస్సార్ అచీవ్ మెంట్ 2022" అత్యున్నత పురస్కారాల కోసం వివిధ రంగాలు, విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులు లేదా సంస్థల నుండి ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సమాచార, పౌర సంబంధాలశాఖ కమిషనర్ టి. విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

రెండవ ఏడాది అవార్డుల ఎంపికకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామక ృష్ణా రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి హై పవర్ స్క్రీనింగ్ కమిటీ విజయవాడలో సమావేశమైందన్నారు. కమిటీలో సభ్యులుగా జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ప్రభుత్వ సలహాదారు(కమ్యూనికేషన్స్) జీవీడి క ృష మోహన్, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ రేవు ముత్యాలరాజు, ప్రిన్సిపల్ సెక్రటరీ అనురాధ రాజారత్నం, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, పౌరసరఫరాల శాఖ స్పెషల్ సెక్రటరీ, కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి, సాధారణ పరిపాలన శాఖ ఉప కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం రెడ్డి ఉన్నారన్నారు.

వివిధ రంగాలలో అసాధారణ నైపుణ్యాలు, ప్రతిభా పాటవాలు కలిగి సమాజాన్ని విశేషంగా ప్రభావితం చేసిన వ్యక్తులకు, సంస్థలకు అవార్డులు అందించే విషయంలో పెద్దపీట వేయాలని కమిటీ నిర యించిందన్నారు. సామాజిక అభ్యున్నతి కోసం అసామాన్య క ృషి చేసిన సామాన్యులకే అవార్డులు వరిస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత భారతరత్న, పద్మశ్రీ తదితర పురస్కారాల తరహాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వైఎస్సార్ జీవిత సాఫల్య, వైఎస్సార్ సాఫల్య పురస్కారాలు అందిస్తోందన్నారు.బయోడేటాను %ంవఙం- జూశీశ్రీ@అఝశ్రీఝజూ.స్త్రశీఱ.ఱఅ% మెయిల్ చేయాలని ఆయన తెలిపారు. అర్హులైన సంస్థలు, వ్యక్తులను గుర్తించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, వివరాలను క్షుణ ంగా పరిశీలించిన తర్వాతే ప్రాధామ్యాలకనుగుణంగా వ్యక్తులను, సంస్థలను హైపవర్ స్క్రీనింగ్ కమిటీ అవార్డుకు ఎంపిక చేస్తుందన్నారు. గతేడాది నవంబర్ 1, 2021న కుల, మత, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలందించి సమాజాన్ని ప్రభావితం చేసిన 59 మంది ప్రముఖ వ్యక్తులు, సంస్థలను వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్, వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డులతో సత్కరించడం జరిగిందన్నారు. వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ క్రింద 10 లక్షల నగదు బహుమతి, వైఎస్ఆర్ కాంస్య విగ్రహం, జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డు క్రింద రూ. 5 లక్షల నగదు, జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. సామాజిక అభ్యున్నతి కోసం క ృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు పురస్కారాల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## మానవాళి వైపు మరో మహమ్మారి..

**◆ మానవాళి వైపు మరో మహమ్మారి.. కరోనా కన్నా ప్రమాదకరమైన ఖోస్తా-2 వైరస్ ను గుర్తించినట్టు శాస్త్రవేత్తల వెల్లడి**

**◆ రష్యాలోని ఒక రకం గబ్బిలాల్లో గుర్తించిన అమెరికా పరిశోధకులు**

**◆ ఈ వైరస్ కు వేగంగా వ్యాపించే లక్షణం ఉన్నట్టు గుర్తింపు**

**◆ ఇది ప్రస్తుతం ఉన్న వ్యాక్సిన్లు వేటికీ లొంగే అవకాశం లేదని వెల్లడి.**

**రాజధాని వార్తలు, డెస్క్:** మరో వైరస్ మహమ్మారి ముప్పు పొంచి ఉందని.. రష్యాలోని గబ్బిలాల్లో 'ఖోస్తా-2' అనే వైరస్ మనుషులకు వ్యాపించే ప్రమాదం ఎక్కువని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ అంశంపై అమెరికాకు చెందిన వాషింగ్టన్ స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు పరిశోధన చేశారు. 'ఖోసా-2' వైరస్ అనేది కరోనా వైరస్ లలో ఉప జాతి అయిన సర్బెకో వైరస్ రకానికి చెందినదని చెబుతున్నారు. 'పీఎల్ఓఎస్ పాథోజెన్స్' అనే జర్నల్ లో దీనికి సంబంధించిన వివరాలు ప్రచురితం అయ్యాయి.

**పరిశోధనలో తేలిన వివరాలివీ...**

కరోనా వైరస్ ల కంటే దీటుగా ఖోస్తా-2 వైరస్ మానవ కణాలపై దాడి చేసి.. అందులో సంతతిని పెంచుకునే సామర్థ్యాన్ని కలిగి ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

కరోనా వైరస్ ల తరహాలోనే మానవ కణాల్లోని ఏసీఈ-2 రిసెప్టార్ కు ఈ వైరస్ అతుక్కుని.. కణాల్లో ప్రవేశిస్తుందని తేల్చారు.



ఇది కూడా ఊపిరితిత్తులు, శ్వాస వ్యవస్థ, జ్వరం వంటి లక్షణాలను కలిగించగలదని అంచనా వేశారు.

కోవిడ్ సోకి తగ్గిన, వ్యాక్సిన్ తీసుకున్నవారి రక్తం నుంచి సీరం (తెల్లని ద్రవం)ను తీసి ఎక్కించిన వారిలో.. మోనో క్లోనల్ యాంటీ బాడీస్ ఇంజెక్షన్లు ఇచ్చినవారిలో కూడా ఖోసా-2 వైరస్ ప్రభావం చూపగలదని తేల్చారు.

ప్రస్తుతమున్న కోవిడ్, ఇతర వైరస్ లకు సంబంధించిన వ్యాక్సిన్లు ఏవీ కూడా ఈ కొత్త వైరస్ నుంచి రక్షణ కల్పించలేవని ఈ పరిశోధనకు నేత ృత్వం వహించిన వాషింగ్టన్ స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తెలిపారు. ఇప్పుడు కాకున్నా భవిష్యత్తులో ఈ వైరస్ మానవాళికి విస్తరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని.. అందువల్ల సర్బెకో వైరస్ జాతికి సంబంధించి ప్రత్యేక వ్యాక్సిన్ల రూపకల్పనపై ద ృష్టిసారించాల్సి ఉందని పేర్కొన్నారు.నిజానికి సర్బెకో వైరస్ జాతులకు చెందిన వైరస్ లను ఇంతకు ముందే గుర్తించినా.. ఖోస్తా-2 వాటన్నింటికన్నా భిన్నంగా, ప్రమాదకరంగా ఉందని హెచ్చరించారు. ఒకవేళ కరోనా, ఖోస్తా రెండు వైరస్ లు కలిసిన కొత్త వైరస్ పుడితే మాత్రం ప్రమాదకరంమారుతుందని పేర్కొంటున్నారు.


**For Advt. Call**
**9440662699, rajadhanivartalu.com**


## రక్షకభట నిలయాలు కాదు..

**◆ రక్షకభట నిలయాలు కాదు.. ప్రజా భక్షకభట నిలయాలు: వంగలపూడి అనిత**

**◆ రక్షకభట నిలయాలు కాదు.. ప్రజా భక్షకభట నిలయాలు: వంగలపూడి అనిత**


వైసీపీ పాలనలో రక్షకభట నిలయాలు.. ప్రజా భక్షకభట నిలయాలుగా మారాయని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం అనిత మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్‌రెడ్డి పాలనలో పోలీసులు న్యాయానికి సంకెళ్లు వేసి అన్యాయాన్ని విచ్చలవిడిగా వీధుల్లోకి వదిలారని మండిపడ్డారు.న్యాయం కోసం పోలీసు స్టేషన్‌కి వెళ్లిన బాధితులు అన్యాయానికి గురవుతున్నారని చెప్పారు. ఏలూరు పెదవేగి మండలం వేగివాడలో బాలికపై అత్యాచారం చేసిన నిందితులపై పోలీసులు చర్యలు తీసుకోక పోవడం వల్లే బాధిత బాలిక, తల్లి ఆత్మహత్య చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాపం పాలకులదే, జగన్ రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేదని ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి పాలనలో న్యాయం



జరగక బాధితులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. తల్లీకూతుళ్ల మ ృతికి కారణమైన పెదవేగి ఎస్ ఐపై పోక్సో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జగన్ ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి రాష్ట్ర%శీ%లో ప్రతి రోజూ మహిళలపై అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని దుయ్యబట్టారు.మహిళా హోం మంత్రి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ ఏం చేస్తున్నారు? అని వంగలపూడి అనిత ప్రశ్నించారు.

### అర్బన్ హెల్త్ సెంటర్ కు పర్మినెంట్ వైద్యాధికారిని నియమించండి...

**రాజధాని వార్తలు:** మంగళగిరిలోని ఇందిరానగర్ వైయస్సార్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్మినెంట్ వైద్యులు లేకపోవడం వల్ల రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారిణి గత నెలలో గుంటూరు బదిలీపై వెళ్లారు. దీంతో నూతక్కి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఇన్చార్జి వైద్యులుగా కొనసాగుతున్నారు. ఇన్చార్జి వైద్యాధికారి రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేయాల్సి రావడంతో ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయిలో లేకపోవడం వల్ల రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇన్చార్జి వైద్యులు మధ్యాహ్నం వరకు ఉంటున్నారు. ఆ తర్వాత సాయంత్రం ఐదు గంటల వరకు లేకపోవడం వల్ల రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు ఆరోగ్య కేంద్రంకు సుమారు 40 మంది వరకు వచ్చేవారు, ప్రస్తుతం రోజుకు సుమారు 15 మందిలోపే వస్తున్నారు. ఉదయం హెల్త్ సెంటర్ ను ఆలస్యంగా తీస్తున్నారని రోగుల ఆరోపిస్తున్నారు. కావున వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆరోగ్య కేంద్రంకు పర్మినెంట్ వైద్యాధికారిని నియమించాలని రోగులు కోరుతున్నారు.


## శ్రీహరిపురం - భీమవరం
## (ప్రభుత్వ ఉద్యోగుల కాలనీ)



సైటు వాస్తవ చిత్రం

**లే-అవుట్ లో అభివృద్ధి చేయు పనులు**

- సుమారు 700 ప్లాట్ల అంచనాతో 200 చ॥ గ॥ (4.132 సెంట్లు), 300 చ॥ గ॥ (6.198 సెంట్లు), 400 చ॥ గ॥ (8.264 సెంట్లు) తో లేఅవుట్
- 80 అడుగుల మెయిన్‌రోడ్డు సెంట్రల్ లైటింగ్ గ్రీనరి ఇతర అన్ని రోడ్లు 60 & 40 అడుగుల వెడల్పుతో తారు లేదా సిమెంట్ రోడ్లు
- సుమారు 2.5 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు మరో 2 లక్షల లీటర్ల మంచి నీటి సంపులు
- భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, సెప్టిక్ ట్యాంకు, కాలనీ అంతటికీ విద్యుత్తు లైన్లు, వీధి లైట్లు
- సుందరమైన గేటు ఆర్చి మరియు సెక్యూరిటీ రూంలు, పూర్తిగా అభివృద్ధి చేయబడిన పార్కులు, కాలనీ చుట్టూ కాంపౌండ్ వాల్

**ధర, అడ్వాన్సు వివరాలు (W.E.F. 04-03-2022)**

ముఖ్య గమనిక: ప్లాటు ధర రోడ్డు విస్తీర్ణం మినహాయించి నిర్ణయించబడినది. భీమవరం మార్కెట్ పద్ధతిలో రోడ్డుతో కలిపి చూసిన యడల సెంటు సుమారు రూ. 3,46,000/- అవుతుందని గమనించగలరు.

| చ॥ గ॥ ఒక్కంటికీ రూ. 11,000/- లేదా సెంటు ఒక్కంటికీ రూ. 5,32,400/- చొప్పున | (1) 200 చ॥ గ॥ 4.13 సెంట్లు (36' x 50') | (2) 300 చ॥ గ॥ 6.19 సెంట్లు (45' x 60') | (3) 400 చ॥ గ॥ 8.264 సెంట్లు (48' x 75') |
|---|---|---|---|
| అన్ని డెవలెప్‌మెంట్ ఖర్చులతో సహా కలిపి మొత్తం: | ₹22,00,000 | ₹33,00,000 | ₹44,00,000 |
| మొదటి విడత అడ్వాన్సు గా 25% చెల్లించవలసింది: | ₹5,50,000 | ₹8,25,000 | ₹11,00,000 |
| రెండవ విడత అడ్వాన్సు గా 25% చెల్లించవలసింది: | ₹5,50,000 | ₹8,25,000 | ₹11,00,000 |
| మిగిలిన మొత్తం లే-అవుట్ పర్మిషన్ తరువాత | ₹11,00,000 | ₹16,50,000 | ₹22,00,000 |

*రిజిస్ట్రేషన్ ఛార్జీలు అదనం.


**లే-అవుట్ విశిష్టతలు**

- ప్రతిపాదిత, సుమారు 70 ఎకరాల ఉద్యోగుల కాలనీ (మొదటి ఫేజ్ - 30 ఎకరాలు, రెండవ ఫేజు - 40 ఎకరాలు
- DTCP (డైరక్టరేట్ ఆఫ్ టౌన్ & కంట్రీ ప్లానింగ్) వారి నుండి లే-అవుట్ అనుమతులు తీసుకోబడును
- ప్రతిపాదిత జిల్లా కేంద్రమైన భీమవరం పట్టణానికి ఆనుకుని మరియు కలక్టరేట్ ఆఫీసులకు 1 కి.మీ. దూరంలో ఈ లేఅవుట్ అభివృద్ధి చేయబడుతోంది
- ప్రతిపాదిత 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు మధ్యనుండి వెళ్ళడం అదనపు ఆకర్షణ
- మొదటి ఫేజులో ఇప్పటికే సుమారు 60% బుకింగ్స్ పూర్తికాబడి మిగిలిన బుకింగ్స్ కొనసాగుతున్నాయి.
- మొదటి ఫేజ్ పూడిక పనులు సుమారు 50% పూర్తికాబడి శరవేగంగా కొనసాగుతోంది



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్
(రిజిష్టరు నెం. AMC/KNA/DCO/2016/122), విజయవాడ
డోర్ నెం. 54-16-3/3, ప్లాట్ నెం. 48, రోడ్ నెం. 3, లయోలా గార్డెన్స్, విజయవాడ - 520 008
ఫోన్: 0866-2452129, ఇ-మెయిల్: housing.emp@gmail.com, **www.aphousingsociety.com**
బ్రాంచ్ ఆఫీసు: డోర్ నెం. D.No.9-1-1/2, G-1, SLV టవర్స్, ఫోర్ సీజన్స్ అపార్ట్‌మెంట్ పక్కన, పాలకొల్లు రోడ్, NH-165 PP రోడ్, భీమవరం - 534203, ప॥ గో॥ జిల్లా,

**Contact: 08816-230999, 6309806222, 9392947953, 9392947954**



vitap.ac.in
admission@vitap.ac.in
0863-2370444

# విద్య, వ్యాపారం

srmap.edu.in
admissions@srmap.edu.in
800-599-2233

## పెద్ద జమాలప్ప జీవిత సంగ్రహం పుస్తకాన్ని ఆవిష్కరించిన స్పీకర్



**రాజధాని వార్తలు, అమరావతి:** ప్రభుత్వం చీఫ్ విప్ ఓ.ఎస్.డి. ఎం.ప్రభాకర్ రచించిన వయోలిన్ విద్వాంసుడు "పెద్ద జమాలప్ప జీవిత సంగ్రహం" పుస్తకాన్ని , వి.ఆర్.రెడ్డి రచించిన "చదవడం-వ్రాయడం" అనే పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం బుధవారం చాంబరులో ఆవిష్కరించారు. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో రాజంపేట శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, ఏ.పి. ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్ రెడ్డి, శాసన సభ కార్యదర్శి పి.బాలకృష్ణమాచార్యులు, రచయిత వి.ఆర్.రెడ్డి, ప్రభుత్వం చీఫ్ విప్ ఓ.ఎస్.డి. ఎం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విరాళంగా 'బట్టల కంపెనీ'



**రాజధానివార్తలు డెస్క్** : ప్రముఖ అవుట్‌డోర్ ఫ్యాషన్ బ్రాండ్ పటగోనియా వ్యవస్థాపకుడు, బిలియనీర్ ఇవాన్ చౌనార్డ్ తన కంపెనీని ఒక చారిటబుల్ ట్రస్ట్‌కు దానం చేశారు. ఏడాదికి 12 వేల కోట్ల వ్యాపారం చేసే ఈ కంపెనీకి వచ్చే ఏ లాభాన్నైనా బిజినెస్‌లో పెట్టకుండా వాతావరణ మార్పులపై పోరాటం కోసం కేటాయిస్తానని ఆయన చెప్పారు.దుస్తులకు ఎక్కువ కాలం గ్యారంటీ ఇవ్వడంతో పాటు తక్కువ ధరకే వాటిని రీపెయిర్ చేయడం వంటి చర్యల కారణంగా ఈ బ్రాండ్ చాలామంది ప్రజల ఆదరణను పొందింది.

'ఈ జాకెట్‌ను కొనకండి.. దీనికి అయ్యే ఖర్చును పర్యావరణం కోసం వినియోగించండి' అంటూ ఈ సంస్థ చేసిన ప్రచారం చాలా పాపులర్ అయింది. ఈ సంస్థ అధికారిక వెబ్‌సైట్ మొదటి పేజీలో ఇప్పుడు **'మా ఏకైక వాటాదారు భూమి మాత్రమే'** అనే వాక్యం కనిపిస్తుంది. తొలినాళ్లలో ఒక వ్యాపారవేత్తను కావాలని అనుకోలేదని ఇవాన్ చౌనార్డ్ చెబుతారు. రాక్ క్లైంబింగ్ అంటే విపరీతమైన ఇష్టమున్న ఇవాన్ మొదట తనకు, తన స్నేహితుల కోసం మెటల్ క్లైంబింగ్ స్పైక్స్‌ను తయారు చేసేవారు. ఆ తర్వాత వస్త్రాల వ్యాపారంలోకి అడుగుపెట్టారు. స్పోర్ట్స్‌వేర్ విభాగంలో అత్యంత విజయవంతమైన బ్రాండ్‌గా ఆయన సంస్థ ఎదిగింది. 1973లో పటగోనియాను స్థాపించారు. ఈ ఏడాది పటగోనియా అమ్మకాల విలువ 1.5 బిలియన్ డాలర్లు (రూ. 11,963 కోట్లు)గా ఉండగా, ఇవాన్ చౌనార్డ్ నెట్ వర్త్ విలువ 1.2 బిలియన్ డాలర్లు (రూ. 9,570 కోట్లు)గా ఉంటుందని అంచనా. కానీ, ఆయనెప్పుడూ 'సంపన్నుడు' హోదాకు దూరంగా ఉంటారు.

'ఒక బిలియనీర్‌గా కనిపించడం చాలా భయంగా ఉంటుంది" అని ఆయన అంటారు. కంపెనీ పనితీరును బట్టి వాతావరణ మార్పులపై పోరాటానికి ప్రతి ఏడాది దాదాపు 100 మిలియన్ డాలర్లు (రూ. 797 కోట్లు) విరాళంగా ఇస్తానని ఆయన చెప్పారు."భూమిపై ఉండే వనరులు అనంతమైనవి కావు. ఇప్పటికే మనం పరిమితికి మించి భూమి నుంచి వనరులను వాడుకున్నాం. ప్రకృతిని వాడుకొని సంపదను సృష్టించడానికి బదులుగా సంపదను, ప్రకృతిని కాపాడటం కోసం ఉపయోగిస్తాం" అని పేర్కొంటూ తన కంపెనీని వదులుకోవాలనే నిర్ణయాన్ని ఆయన ప్రకటించారు. ప్రజలు, కేవలం తమకు అవసరమైన వాటిని మాత్రమే కొనుగోలు చేయాలంటూ పటగోనియా కంపెనీ మార్కెటింగ్ ప్రచారం నిర్వహించేది.




అయితే, ఆ కంపెనీ దుస్తుల ధరలు మిగతా వాటి కంటే చాలా ఎక్కువగా ఉండేవి. పటగోనియా కంపెనీ ప్రజలతో ఎక్కువ ఖర్చు పెట్టిస్తోందని విమర్శకులు విమర్శించేవారు. తమ వస్త్రాల నాణ్యతను వాటి ధరలు ప్రతిబింబిస్తాయని కంపెనీ వాదించేది. కాలిఫోర్నియాకు చెందిన ఈ కంపెనీ ఇప్పటికే తమ సంస్థ సంవత్సరపు విక్రయాల్లో ఒక శాతాన్ని పర్యావరణ సుస్థిరత కోసం పాటుపడే కార్యకర్తలకు విరాళంగా అందిస్తోంది. అయితే, అంతకు మించి ఇంకా ఏదైనా చేయాలని అనుకుంటున్నట్లు ఇవాన్, వినియోగదారులకు రాసిన బహిరంగ లేఖలో పేర్కొన్నారు. పటగోనియా కంపెనీని విక్రయించి, వచ్చిన సొమ్మును చారిటీకి విరాళంగా ఇవ్వాలని తొలుత అనుకున్నట్లు ఇవాన్ చెప్పారు. కానీ, సంస్థను విక్రయించడమనేది దాని నియంత్రణను మరొకరికి అప్పగించడమే అని భావించి, కంపెనీని చారిటీకి ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

కంపెనీ యాజమాన్య హక్కులను చౌనార్డ్ కుటుంబం రెండు కొత్త సంస్థలకు బదిలీ చేసింది. 'పటగోనియా పర్పస్ ట్రస్ట్' ఇక నుంచి ఈ కంపెనీ యాజమాన్య బాధ్యతలు చూసుకుంటుందని చౌనార్డ్ చెప్పారు. ఈ ట్రస్ట్, ఇవాన్ కుటుంబం ఆధ్వర్యంలో నడుస్తుంది. ప్రతి ఏడాది ఆర్జించే లాభాలను, వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో సహాయం చేసేందుకు డివిడెండ్‌గా పంచుతామని ఇవాన్ వెల్లడించారు.

## మన మహిళలకు తక్కువ ఆదాయం



రాజధాని వార్తల డెస్క్ : భారతదేశంలో మహిళలు, ముస్లింల ఆదాయం ఎందుకు తక్కువగా ఉంటోంది. భారతదేశంలో జాబ్ మార్కెట్‌లో మహిళలు వివక్షను ఎదుర్కొంటున్నారని తాజా రిపోర్టులో తేలింది. పురుషులతో సమానంగా అర్హతలు, అనుభవం ఉన్నా, మహిళలకు తక్కువ జీతాలు ఇస్తున్నారని ఆక్స్‌ఫామ్ ఇండియా 'ఇండియా డిస్క్రిమినేషన్ రిపోర్ట్ 2022'లో వెల్లడించింది.

'సామాజికంగా చిన్నచూపు, ఉద్యోగం ఇచ్చేవారి పక్షపాత ధోరణి' ఈ వివక్షకు కారణాలని ఆ నివేదికలో తెలిపారు. అలాగే, ఇతర అట్టడుగు వర్గాలు, అంటే నిమ్న మెట్ల కుల వ్యవస్థలో అట్టడుగున ఉన్నవారు, గిరిజనులు, ముస్లింలు కూడా జాబ్ మార్కెట్‌లో వివక్ష ఎదుర్కొంటున్నారని ఈ నివేదికలో వెల్లడయింది."ఒకే రకమైన అర్హతలు, సామర్థ్యం ఉన్నా, గుర్తింపు, సామాజిక నేపథ్యం కారణంగా తేడా చూపించడమే వివక్ష. జాబ్ మార్కెట్‌లో మహిళలు, ఇతర సామాజిక వర్గాల అసమానత ఎదుర్కోవడానికి కారణాలు చదువు లేకపోవడం లేదా అనుభవం లేకపోవడం కాదు. వారి పట్ల ఉన్న వివక్షే కారణం" అని ఆక్స్‌ఫామ్ ఇండియా సీఈవో అమితాబ్ బెహర్ అన్నారు.ఆక్స్‌ఫామ్ పరిశోధకులు 2004 నుంచి 2020 వరకు వివిధ సామాజిక వర్గాలలో ఉద్యోగాలు, వేతనాలు, ఆరోగ్యం, వ్యవసాయ రుణాల యాక్సెస్‌పై ప్రభుత్వ డేటాను పరిశీలించారు. వివక్షను లెక్కించడానికి స్టాటిస్టికల్ మోడల్ వాడారు. ప్రతి నెల సగటున, పురుషులు స్త్రీల కంటే రూ. 4,000 ఎక్కువగా సంపాదిస్తున్నారని, ముస్లింల కంటే ముస్లిమేతరులు రూ. 7,000 ఎక్కువగా సంపాదిస్తున్నారని, కుల వ్యవస్థలో దిగువన ఉన్నవారు, గిరిజనులు ఇతరులతో పోలిస్తే రూ. 5,000 తక్కువగా సంపాదిస్తున్నారని ఈ పరిశోధనలో తేలింది. భారతదేశంలో మహిళలపై వివక్ష కొత్తదేం కాదు. ఆడపిల్ల పుడుతుందని తెలిస్తే కడుపులోని బిడ్డని చంపేస్తారు. ప్రతి ఏడాది ఇలాంటి గర్భస్రావాలు వేల సంఖ్యలో జరుగుతాయి. అందుకే లింగ నిష్పత్తిలో దారుణమైన అసమానతలు కనిపిస్తాయి. పుట్టిన తరువాత కూడా వివక్ష, పక్షపాతం, హింస, నిర్లక్ష్యానికి గురవుతూనే ఉంటారు. అది వారి జీవితాంతం కొనసాగుతుంది. అలాగే, శ్రామిక శక్తిలో జెండర్ అసమానతలు ఉన్నాయన్నది కూడా తెలిసిన విషయమే. లేబర్ మార్కెట్‌లో మహిళల సంఖ్య చాలా తక్కువ. భారత ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2020-21లో శ్రామిక శక్తిలో మహిళలు 25.1 శాతం మాత్రమే ఉన్నారు. బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణాఫ్రికా వంటి అనేక దేశాలతో పోల్చితే ఇది చాలా తక్కువ. అంతే కాదు, స్వదేశంలోనే ఇదివరకటి ఏళ్ల ముందుకన్నా మహిళల సంఖ్య బాగా తగ్గిపోయింది. 2004-05లో శ్రామిక శక్తిలో మహిళలు 42.7 శాతం ఉన్నారు. ఇప్పుడది దాదాపు సగానికి పడిపోయింది.

ఈ కాలంలో భారతదేశం ఆర్థికంగా వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ, శ్రామిక శక్తిలో మహిళల సంఖ్య తగ్గిపోవడం ఆందోళన కలిగించే విషయమని ఆక్స్‌ఫామ్ పేర్కొంది.

గత రెండేళ్లలో కరోనా మహమ్మారి కారణంగా ఈ ధోరణి మరింత పెరిగింది. లాక్‌డౌన్ సమయంలో ఉద్యోగాల కోత తీవ్రమైంది. అది మహిళలను మరింత ఎక్కువగా శ్రామిక శక్తి నుంచి బయటకు నెట్టేసే ఉండవచ్చని ఆక్స్‌ఫామ్ పేర్కొంది. ఇంటి బాధ్యతలు లేదా సాంఘిక స్థితి కారణంగా చేరడానికి మొగ్గుచూపట్లేదని, ఈ అంశం వివక్ష తీవ్రతను తెలియజేస్తుందని ఆక్స్‌ఫామ్ రిపోర్టులో పేర్కొన్నారు."పితృస్వామ్య సమాజం, పురుషాధిక్యత వల్ల పురుషులతో సమానంగా లేదా అంత కంటే ఎక్కువ అర్హతలు ఉన్నప్పటికీ మహిళలు ఉపాధికి బయటే ఉంటున్నారు. కాలంతో పాటు ఇది మారట్లేదు" అని నివేదిక వెల్లడించింది. మహిళలే కాకుండా, "చారిత్రకంగా అణచివేతకు గురైన దళితులు, ఆదివాసీలు, ముస్లింల వంటి మతపరమైన మైనారిటీలు" కూడా ఉద్యోగాలు, జీవనోపాధి, వ్యవసాయ రుణాలు పొందడంలో వివక్ష ఎదుర్కొంటున్నారని నివేదిక పేర్కొంది."కోవిడ్ 19 మహమ్మారి ప్రారంభంలో, ముస్లింలలో నిరుద్యోగం చాలా ఎక్కువగా 17 శాతం పెరిగింది.""భారత సమాజంలో వివక్ష సామాజికంగా, నైతికంగా మాత్రమే కాకుండా ఆర్థికంగా కూడా ఉంది. ఇది ప్రతికూల పరిణామాలకు దారి తీస్తుంది" అని అమితాబ్ బెహర్ అన్నారు. వివక్ష రహిత భారతదేశాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, పౌర సమాజం కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.

## కార్తీక్‌కు రూ.10 లక్షల నగదు ప్రోత్సాహకం ప్రకటించిన సీఎం




**రాజధాని వార్తలు,**తాడేపల్లి: సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను ఏపీకి చెందిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ అరబండి కార్తీక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ వేదికలపై తెలుగువారి ఖ్యాతిని నిలబెడుతున్న క్రీడాకారులను ఈ సందర్భంగా వైయస్ జగన్ అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడలలో పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, క్రీడలకు మరింతగా ప్రాధాన్యతనిస్తున్నామని సీఎం అన్నారు. కరాటేను శాప్ క్రీడగా గుర్తిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం వైయస్ జగన్ ఆదేశించారు.

ఇటీవల జరిగిన కామన్వెల్త్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి, అండర్ 16 బాలుర 70 కేజీల కుమిటే విభాగంలో తిరుపతికి చెందిన కార్తీక్ గోల్డ్ పతక విజేతగా నిలిచారు. అంతకుముందు ఏప్రిల్‌లో లాస్‌వేగాస్‌లో జరిగిన యూఎస్‌ఏ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లోనూ గోల్డ్ పతకాన్ని గెలుచుకున్నారు. దీంతో వరసగా రెండు స్వర్ణాలు నెగ్గిన తొలి ఇండియన్ ప్లేయర్‌గా కార్తీక్ రికార్డు సృష్టించారు. అక్టోబర్‌లో టర్కీలో వరల్డ్ కరాటే ఫెడరేషన్ ఆధ్వర్యంలో అఫిషియల్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని పతకం సాధిస్తానని కార్తీక్ ధీమా వ్యక్తం చేశారు.

తాను సాధించిన పతకాలను సీఎం వైయస్ జగన్‌కు చూపి, తనకు ప్రభుత్వం నుంచి సహకారం ఇవ్వాలని కార్తీక్ కోరారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, రూ. 10 లక్షల నగదు ప్రోత్సాహకం, మున్ముందు కార్తీక్ అవసరమైన పూర్తి ప్రోత్సాహాన్ని ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రిని కలిసినవారిలో పర్యాటక, సాంస్కృతిక, క్రీడా శాఖ మంత్రి ఆర్.కే.రోజా, కార్తీక్ తల్లిదండ్రులు శిరీషా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఎస్‌కేడీఏఏపీ ప్రెసిడెంట్ డాక్టర్ మిల్టన్ లూథర్ శాస్త్రి, ప్రవీణ్ రెడ్డి, కృష్ణారెడ్డి ఉన్నారు.

## దసరాకు భారీ ఏర్పాట్లు : ఈవో భ్రమరాంబ



విజయవాడ :దసరాకు 10 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు ఈవో భ్రమరాంబ తెలిపారు. కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్‌లో అన్ని సూచనలు పరిగణనలోకి తీసుకొని ఏర్పాట్లు చేశామన్నారు. చిన్న చిన్న పనులు మినహా ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయన్నారు. ఇంద్రకీలాద్రిపై లైటింగ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. 21 లక్షల ప్రసాదాలు సిద్ధం చేస్తున్నట్లు ఈవో భ్రమరాంబ తెలిపారు. భక్తులకు ఈసారి మరిన్ని రెస్ట్ షెడ్స్ %౦% వెయిటింగ్ రూమ్స్ ఏర్పాట్లు చేసినట్లు ఆమె వెల్లడించారు. ఈసారి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం ఉచిత ,రూ.100, రూ.300 క్యూ లైన్లతో పాటు వీఐపీలకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశామని ఈవో భ్రమరాంబ తెలిపారు. భక్తులు ఎక్కడా ఆగకుండా ఉండేలా పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. గతంలో 300 షవర్స్ ఏర్పాటు చేస్తే ఈసారి 800 షవర్స్ ఏర్పాటు చేశామన్నారు. వృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లను చేశామన్నారు. ఈ ఏడాది అన్నదానం నిర్వహించడంలేదని, భక్తులకు భోజన ప్యాకెట్స్ అందజేస్తున్నామన్నారు. అలాగే అంతరాలయం దర్శనం కూడా లేదన్నారు. ఈసారి 250 మంది శానిటేషన్ సిబ్బందితో శానిటేషన్ ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో భ్రమరాంబ తెలిపారు. తెల్లవారు జాము 3గం.ల నుండి రాత్రి 10.30 వరకు అమ్మవారి దర్శనం ఉంటుందన్నారు. తొలిరోజు అమ్మవారి స్వర్ణకవచాలంకృతం అనంతరం ఉ.9 నుండి భక్తులను అనుమతిస్తామన్నారు. ఖడ్గమాల అర్చన అంతరాలయంలో కాకుండా 6వ అంతస్తులో నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.


# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699 rajadhanivartalu.com

### విద్య

- అరవింద స్కూల్ వర్ ఈవ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి, 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి, 94930657
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ ఏపీ నీరుకొండ 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు 0863-2370444
- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు 0863-2119726
- జెమ్స్ స్కూల్ సిబియస్ఇ బోర్డు అఫిలియేటెడ్ స్కూల్నెం : 130492, డోర్ నెంబర్:145 అగ్రిపేక్స్ టౌన్షిప్, అపోజిట్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కాజ గ్రామం, మంగళగిరి మండల్, గుంటూరు-522510 , ఆంధ్రప్రదేశ్ అడ్మిషన్స్ కాంటాక్ట్ : 9666256666 ఫ్రంట్ ఆఫీస్ నెంబర్ : 9666436666 ఇమెయిల్: info.guntur@gemspublicschools.co.in వెబ్ : gemspublicschool-guntur.co.in ట్విట్టర్: @gpsguntur

### హాస్పిటల్స్

- అష్రఫ్ మెట్రోసిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డా.యం.ఎ.రెహమాన్, విజయవాడ 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి 7981075683, 9652246869
- డా. రహీమ్ బాషా హసీనా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మందడం, 87902 27564
- శాస్త్రి ప్రొ, ఆయర్, మంగళగిరి 7999959999
- సుఫేన్ క్లినిక్, డాక్టర్ మెహబూబ్ షేక్ 9849122788
- ఎ.ఏసుబాబు, న్యూసిటీ లింబ్ సెంటర్, గుంటూరు, 9951066705

### సంస్థలు / విక్రేతలు

- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్, 9908188454
- వీడియో షూటింగ్, హరీష్, 9666643567
- యూనిఆరోన ఇన్సూరెన్స్, నవీన్ 6305479394
- గాలిసా రియల్ ఎస్టేట్ అమరావతి, 7288851163
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- ఈకామర్స్ కన్సల్టింగ్, నవీన్, 9008640610
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్,9394139239, 8143444459
- ఎడ్యూనిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ ,మంగళగిరి 0866-2466675
- ఐబిస్ ఇ-సర్వీసులు కంపెనీ,మంగళగిరి 040-40038590
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి 8004252422
- చైతన్య జి.జి బ్యాంక్ రాయపూడి, గుంటూరు జిల్లా, 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 08645-2452129
- ఏపీ యస్ ఆర్ టి సి హెల్ప్ లైన్ ,తాడేపల్లి 0863-2340678
- యూ యస్ ఏ స్మార్ట్ డీల్స్ గ్లోబ్స్ ,మాస్క్, 001-2489965595
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి, 9959308664
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, దినూతక్కి పాలుమ్మకవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్, మంగళగిరి 994860855
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ 7793903754, digitalexponents.in
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220,9989229799
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306

### ధార్మిక సంస్థలు

- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా, అధ్యక్షులు, గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054

### వివాహ వేదికలు

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబంధాలు, డైవోర్సీస్, విడోస్, డాక్టర్స్,పెన్షనర్లు,అన్ని కులాల వారికీ ఫాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669243
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613

Apartment for Sale
Sri Vallabha Heights,Devapuram 1st line, Guntur town, Sft: 1750 Northeast facing
* Car parking available * 3rd floor, 3 bed rooms * Apartment construction in 2017, 4 years old, Call : 9440662699

'S' Rice Suppliers
Eat Healthy
Ph: 9849741984

CONTRACT PROJECT JOBS

1) 2 years Java experience who are interested to work on C++ and QT programming work - 4 positions

2) 2 years in database experience - 2 positions

3) 2 years in Networking - 1 position

4) 2 years in Testing- 2positions
5) 2 years in GIS experience - 3 positions

Contact:
Ramana-+919949794297
ramana@sresol.com

Sobhan Enterprises Document writer 984899995
Madina Stores, Unani Medicine- 9505653931
Document Writer Vijayawada 9848585869
All DTP Works Vijayawada-9848671569
UK Rao Document Writer Vijayawada 9949308333
http://rajadhanivartalu.com

To Advertise Call
9440662699

Funky Fox-Readymade Garment Retailers, Vijayawada: 094935 51595
Visit us
http://rajadhanivartalu.com

POSH LOOK
Wholesale dealer
Marble Sheets for walls
Furnitue, Floorings
Contact Devamani: 9123587665, Vijayawada

Ayyub Biryani, Ibrahimpatnam- 9502727306
Babu Real Estate, Tadikonda-9701984705
Safe Clinic, Vijayawada 8179539935
Sri Sivanath Ayurvedic Clinic, Vijayawada 9440162256
IVY Overseas Education Vijayawada-9966607045
Swastik Communications Tadepalli 9849191338
Gitam Deemed to be University Vizag 0891-2840501
Shiv Nadar University Chennai 044-3506 9700
KL Deemed to be University Vijayawada 0866 - 3500122

Website Development 9008640619
IT JOBS 8639228444
Need 500 sq.yards residential Land around Mangalagiri 9440662699
Rice Supplier-Vijayawada 9849741984
Biodegradable Plastic Bags - 9440662699
Chintaluru Ayurvedic 9032990138
Flats Sale Bangalore 9845633399
Smita Travels Vijayawada 08662477891
Sankar Financing Vijayawada 9398888188
Flats, Plots, Land, Rental Services - Vijayawada 9391273419


Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Vastitude Media, 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com